# కాంగ్రెస్ గ్యారంటీల గారడి

# 6 అబద్ధాలు... 66 మోసాలు

## CHARGESHEET



### రైతుకు రాని భరోసా

- రూ.15,000 రైతు భరోసా పేరుతో మోసం
- రైతు కూలీలకు రూ.12,000 భృతి మాయ మాటలే
- రూ.2,00,000 రైతు రుణమాఫీ అరకొరే
- రూ.500 వరి బోనస్ పై బోగస్ మాటలు

### మహాలక్ష్మి అని మోసం

- ఆడబిడ్డలకు ప్రతి నెలా అందని రూ.2,500
- అరకొరగా రూ.500కే సిలిండర్ రాయితీ





### చీకట్లు నింపిన గృహజ్యోతి

- అందరికీ అందని 200 యూనిట్ల ఉచిత కరెంటు

**6 FAILED GURANTEES**

### కలగానే సొంతిండ్లు

- 4 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని ఒక్క పునాదైనా వేయలే
- అమరవీరులకు ఇంకా ఇవ్వని 250 చ. గ. భూమి





### కానరాని యువ వికాసం

- రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు ఉత్త మాటలే
- మండలానికో ఇంటర్నేషనల్ స్కూల్ హామీ అబద్ధమే

### అందని చేయూత

- వృద్ధులకు ఇంకా ఇవ్వని రూ.4000/- పెన్షన్
- ఆస్పత్రులకు అందని ఆరోగ్యశ్రీ బకాయిలు, పేదలకు దక్కని ఉచిత వైద్య ఫలాలు



ప్రశ్నిస్తున్న తెలంగాణ

దగాకోరు కాంగ్రెస్ ప్రభుత్వ మోసాల గురించి ఫిర్యాదు చేయడానికి

**92400 15247** నెంబరుకు కాల్ చేయండి

# కాంగ్రెస్ గ్యారంటీల గారడి

# 6 అబద్ధాలు... 66 మోసాలు

2023 అసెంబ్లీ ఎన్నికల వేళ 100 రోజుల్లో 6 గ్యారంటీలు, ఏడాదిలో 66 వాగ్దానాలు, 5 ఏళ్ల పదవీకాలంలో మ్యానిఫెస్టో హామీలను నెరవేరుస్తామని ప్రజలను మభ్యపెట్టి, ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్. ఏడాది పాలనలో ఏ ఒక్క గ్యారంటీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయక ప్రజలను వంచించింది. ఎన్నికల ప్రచారంలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లిఖార్జున ఖర్గే, పీసీసీ అధ్యక్షుడి హోదాలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా కాంగ్రెస్ నేతలు తెలంగాణ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు, డిక్లరేషన్లన్నీ నీటి మీది రాతలే అయ్యాయి. సోనియా గాంధీ స్వదస్తూరీతో తెలంగాణ ప్రజలకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలు కూడా బూటకంగానే మిగిలిపోయాయి.

నిరంకుశ పాలనకు స్వస్తి చెప్పి,ప్రజాస్వామిక పాలన అందిస్తామన్న కాంగ్రెస్ మ్యానిఫెస్టోలోని మొదటి పాయింటుకే దిక్కు లేకుండా పోయింది. లగచర్లలో భూసేకరణ పేరిట రైతులపై అక్రమ కేసులు పెట్టి పోలీసులచే దాడులు చేయించడం కాంగ్రెస్ మార్క్ ప్రజాస్వామ్య పాలనా? నియామక పరీక్షలపై ఆందోళన వ్యక్తం చేసిన నిరుద్యోగులు, గ్రూప్స్ అభ్యర్థులపై దాడులు, అశోక్ నగర్ దిగ్బంధం.. రేవంత్ సర్కార్ చెప్తోన్న ప్రజల ఆకాంక్షలా? ఆందోళనలు అడ్డుకునే పోలీసులే ఆందోళనకు దిగారంటే రేవంత్ రెడ్డి పాలన ఎంతటి నిరంకుశత్వంగా సాగిందో అర్థం చేసుకోవచ్చు. దీనికి తోడు హైడ్రా, మూసీ ప్రక్షాళన, భూసేకరణ పేరిట పేదల ఇండ్లు కూలగొడుతున్నారు. తెలంగాణ ప్రజలు 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో అనుభవించిన కష్టాలను గత ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వంలో అనుభవించారు.



# కాంగ్రెస్ గ్యారంటీల గారడి

# 6 అబద్ధాలు... 66 మోసాలు

* మహిళలకు ప్రతి నెల రూ.2,500 ఆర్థిక సాయం, 18 సంవత్సరాలు నిండి చదువుకునే ప్రతి అమ్మాయికి స్కూటీ, ఆడబిడ్డ పెళ్లికి రూ.1 లక్ష ఆర్థిక సాయం, 1 తులం బంగారం హామీలకు దిక్కు లేకుండా పోయింది.
* రైతు భరోసా కింద రైతులకు, కౌలు రైతులకూ ఎకరానికి రూ.15,000, వ్యవసాయ కూలీలకు రూ.12,000 సాయమందిస్తామన్నరు, ఏడాదవుతుంది ఇంతవరకు ఒక్క రూపాయి కూడా ఏ రైతుకు, రైతు కూలీకి ఇయ్యలేదు. వరితో పాటు 10పంటలకు క్వింటాలుకు రూ.500 బోనస్ అని ఎన్నికల వేళ చెప్పి, అధికారంలోకి వచ్చాక మాట మార్చి సన్నొడ్లకే అని కండీషన్లు పెడుతున్నరు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రుణమాఫీ చేస్తామన్నరు... వాయిదాల మీద వాయిదాలు వేసుకుంటూ పోయారు... ప్రభుత్వ లెక్కల ప్రకారమే రుణమాఫీ కాని రైతులు 17 లక్షలపైనే ఉన్నరు.
* ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలో 2 లక్షల నియామకాలు చేపడతామన్నరు.... గత ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్లకే నియామక పత్రాలిచ్చి ప్రచారం చేసుకుంటోంది.
* యువ వికాసంలో భాగంగా విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు అన్నరు, ఈ ఏడాది కాలంలో ఒక్క విద్యార్థికి కూడా ఈ కార్డు దక్కలేదు.
* ఇందిరమ్మ ఇండ్లు కింద ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, రూ 5 లక్షలు ఇస్తమన్నరు, ఇంతవరకు ఒక్క వ్యక్తికీ ఇవ్వలేదు. కనీసం ఒక్క ఉద్యమకారుడికయినా 250 చ.గ. ఇంటి స్థలం ఇచ్చారా అంటే అదీ లేదు. పొదుపు సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందని ద్రాక్షగా మారాయి.
* చేయూత కింద రూ. 4000 నెల వారీ పింఛనుకు దిక్కు లేకుండా పోయింది.
* అంబేద్కర్ అభయ హస్తం కింద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ.12 లక్షల ఆర్థిక సాయం కాంగ్రెస్ భస్మాసుర హస్తమే అయ్యింది.
* రూ.500కే గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి కింద ప్రతి కుటుంబానికీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పి, కొద్ది మందితోనే మమ అనిపించింది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పేరిట సామాన్యుడికి ఆర్టీసీని దూరం చేసింది.

కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చని హామీల్లో ఇవి మచ్చుకు కొన్నే. కాంగ్రెస్ 'అభయహస్తం' తెలంగాణ ప్రజల పాలిట 'భస్మాసుర హస్తం'. ఈ ఏడాది కాలంలో ప్రజల జీవితాలు మారిపోయాయన్నట్టు విజయోత్సవ సంబరాలు నిర్వహించడం ప్రజలకు మరో మోసమే. ఇవి విజయోత్సవాలు కాదు, వంచనోత్సవాలు, వైఫల్యోత్సవాలు.

కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలు, నెరవేరని హామీలు, మరచిపోయిన వాగ్దానాలపై ప్రజలను చైతన్యవంతం చేసేందుకు... రేవంత్ రెడ్డి నియంతృత్వ, అప్రజాస్వామిక, ప్రజా వ్యతిరేక పాలనలో గోస పడుతోన్న బాధితులకు భరోసానిచ్చేందుకు బిజెపి - తెలంగాణ మీ ముందుకు వస్తోంది. ప్రజలను చైతన్యం చేస్తూ రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో 'ప్రజాయాత్ర'లు నిర్వహిస్తోంది. ప్రజాహితం కోసం మీ ముందుకు వస్తున్న బిజెపికి మద్దతు ఇవ్వండి. ప్రజావ్యతిరేక రేవంత్ సర్కార్ ను నిగ్గదీసి అడుగుదాం, ఎన్నికల హామీలను సాధించుకుందాం.

## భారత్ మాతా కీ జై

ప్రశ్నిస్తున్న తెలంగాణ

## భారతీయ జనతా పార్టీ - తెలంగాణ

BJP

# మారింది పాలకులే

# పాలన కాదు



### దోపిడీలో దొందూ దొందే

అప్పుడు కాళేశ్వరంతో
లక్ష కోట్ల దోపిడీ. ఇప్పుడు మూసీతో
లక్షన్నర కోట్లకు ఎసరు

### ఫ్యామిలీ ట్యాక్స్

అప్పుడు 10 ఏళ్లపాటు
K-ట్యాక్స్.
ఇప్పుడు అన్నింటా RR ట్యాక్స్

### ప్రజాస్వామ్యానికి పాతర

అప్పుడు 12 మంది ఎమ్మెల్యేలను
వాళ్లు గుంజుకున్నరు.
ఇప్పుడు 10 మంది ఎమ్మెల్యేలను
వీళ్లు కొన్నరు

### భూమి పాయె, ఇల్లు పాయె

అప్పుడు ధరణితో 10 లక్షల రైతుల
భూములు మాయం.
ఇప్పుడు హైడ్రా, ఫోర్త్ సిటీతో
లక్షల ఇళ్ళ కూల్చివేతలకు సిద్ధం

### అప్పుల కుప్పలు

ధనిక రాష్ట్రాన్ని వాళ్ళు అప్పుల్లో ముంచారు.
ఏడాదిలోనే రూ.80,000 కోట్ల
అప్పులు చేసి వీళ్ళు కూడా
అదే బాటలో నడుస్తున్నరు

### ఆడబిడ్డల ఆక్రందనలు

ఆడబిడ్డలకు '0' వడ్డీ రుణాలు
హామీతో వాళ్ళు మోసం చేశారు.
స్కూటీ, తులం బంగారం ఇస్తామని
వీళ్ళు మోసం చేస్తున్నరు.

## మార్పు రాలే బతుకు మారలే

ప్రశ్నిస్తున్న తెలంగాణ

దగాకోరు కాంగ్రెస్ ప్రభుత్వ మోసాల గురించి ఫిర్యాదు చేయడానికి
**92400 15247** నెంబరుకు కాల్ చేయండి